



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 229 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 24 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥


VOLUME :12 ISSUE :229 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 24 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

### అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం..

## బెంగాల్‌ను విముక్తం చేయండి

- హుగ్లీ జిల్లా బాలాగర్ లో అమిత్ షా బహిరంగసభ
- బెంగాల్ లో బీజేపీ ప్రభుత్వం రాగానే అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తామన్న అమిత్ షా
- మే 5వ తేదీతో మమతా బెనర్జీ పాలన ముగుస్తుందని ధీమా



**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుగ్లీ జిల్లా బాలాగర్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారీ బహిరంగసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భద్రత, ఆర్థిక వ్యవస్థపై అక్రమ వలసల ప్రభావాన్ని ఎండగట్టారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రాగానే ఒక్కరిని కూడా

- మిగతా 2లో



## టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం

### బ్యాంకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు

- సైబర్ మోసాల కట్టడిపై బ్యాంకులతో హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నతస్థాయి సమావేశం
- 'జీరో మూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని బ్యాంకులకు ఆదేశం
- అకౌంట్ల సంఖ్య కన్నా పౌర భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- మోసాలకు సహకరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిక
- విదేశాల కేంద్రంగా సైబర్ మోసాలు.. బ్యాంకు అధికారుల పాత్రపై సీపీ ఆందోళన

2లో

### తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్...

## రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు



- సాయంత్రం 5 గంటలకే తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్
- కన్యాకుమారిలో పడవల్లో డ్యామ్ దాటి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజనులు
- 2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు
- డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా

- మిగతా 2లో

### జగన్ నివాసానికి వెళ్లి ఆశీస్సులు అందించిన

## ఒంటిమిట్ట అర్చకులు... టీటీడీ ఫైర్

- ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయ అర్చకులకు టీటీడీ షోకాజ్ నోటీసులు
- మాజీ సీఎం జగన్ నివాసానికి వెళ్లి వేదాశీర్వచనం అందించడమే కారణం
- ఆలయ నిబంధనలను ఉల్లంఘించారని అర్చకులపై టీటీడీ ఆగ్రహం
- రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టం
- సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కఠిన చర్యలని హెచ్చరిక




**పెన్ పవర్ డెస్క్:**ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయానికి చెందిన ముగ్గురు అర్చకులపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా, పులివెందులలో మాజీ సీఎం జగన్ నివాసానికి వెళ్లి ఆయనకు వేదాశీర్వచనం అందించినందుకు గాను వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. టీటీడీ పరిధిలో ఉన్న

- మిగతా 2లో

## హరిత, నీలి నగరంగా అమరావతిని నిర్మిస్తాం

- అమరావతి పనులకు మళ్లీ ఊపు.. కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం
- కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఆదేశం
- ఏపీలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం పెరిగిందన్న ముఖ్యమంత్రి
- ప్రతిష్టాత్మక విద్యా సంస్థలతో అమరావతి విద్యా కేంద్రంగా మారుతుందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పురపాలక, సీఆర్డీఏ, ఆర్థిక, అటవీ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని నిర్మాణానికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై ఈ సమావేశంలో చర్చించారు. అమరావతిని ప్రపంచంలోనే ఓ అత్యుత్తమ హరిత, నీలి (గ్రీన్ అండ్ బ్లూ) నగరంగా, నివాసయోగ్యమైన (లివబుల్) నగరంగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలకు అమరావతి నగరం నిలయంగా మారుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. బిట్స్ పిలాని వంటి క్యాంపస్‌ల ఏర్పాటుతో ఇది కీలకమైన విద్యా కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు మళ్లీ విశ్వాసం కలిగిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే రెన్యూ ఎనర్జీ వంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తి కోసం అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజధాని నగరాన్ని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే వంతెనను అత్యంత ఆకర్షణీయంగా, ఓ ఐకానిక్ నిర్మాణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.




### పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వుండదు..

## కేంద్రం కీలక ప్రకటన

- ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరల పెంపు లేదన్న కేంద్రం
- ధరల పెంపు వార్తలు అవాస్తవం, దురుద్దేశపూర్వకమని వెల్లడి
- గడిచిన నాలుగేళ్లుగా ధరలు పెంచని ఏకైక దేశం భారతేనని స్పష్టీకరణ
- అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతున్నా భారత్‌లో స్థిరంగానే రేట్లు

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ వస్తున్న మీడి యా కథనాలపై కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ వార్తలను 'దురుద్దేశపూర్వకమైనవి, తప్పుదోవ పట్టించేవి'గా అభివర్ణిస్తూ కొట్టిపారేసింది.

- మిగతా 2లో







### అనకాపల్లిని మరో రంగారెడ్డి

## జిల్లాగా తీర్చిదిద్దుతాం

- రాంబిల్లిలో రూ.5,400 కోట్లతో రెన్యూ సోలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యమని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైందని విమర్శ
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ

- మిగతా 2లో

### జయమంగళ వెంకటరమణ రాజీనామా తిరస్కరించిన ఏపీ శాసనమండలి చైర్మన్


- ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా తిరస్కరణ
- నిర్ణయం తీసుకున్న మండలి చైర్మన్ మోషేన్ రాజు
- రాజీనామాపై హైకోర్టు ఆదేశాలతో నిర్ణయం వెల్లడి
- సమాధానం సంతృప్తికరంగా లేదన్న చైర్మన్
- యథాతథంగా కొనసాగనున్న జయమంగళ ఎమ్మెల్సీ పదవి



- మిగతా 2లో

### తెలంగాణలో నేటి నుంచే వేసవి సెలవులు

- తెలంగాణలోని అన్ని పాఠశాలలకు నేటి నుంచి 50 రోజుల పాటు వేసవి సెలవులు
- సెలవులు ప్రకటిస్తూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు
- ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు
- జూన్ 12న తిరిగి ప్రారంభంకానున్న పాఠశాలలు



- మిగతా 2లో

### అనంతబాబుకు సమాచారం అందించినట్టు ఆరోపణలు.. సీఐపై వేటు

- డ్రైవర్ హత్య కేసులో ఏ1గా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు
- కేసు దర్యాప్తు సమాచారాన్ని ఆయనకు అందించినట్టు సీఐ రవికుమార్ పై ఆరోపణలు
- వీఆర్ కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేసిన ఏలూరు రేంజ్ ఐజీ



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## హార్మూజ్ జలసంధిలో 'డిజిటల్' బాంబు.. ఇరాన్ తదుపరి టార్గెట్ డేటా కేబుల్స్..?

ఒకప్పుడు యుద్ధాలు కేవలం సరిహద్దుల్లో ఆయుధాలతో జరిగేవి.. కానీ ఇప్పుడు 'డిజిటల్' రూపం సంతరించుకున్నాయి. చమురు సరఫరా అడ్డుకోవడం ద్వారా ప్రపంచాన్ని వణికించిన ఇరాన్, ఇప్పుడు 'సముద్రగర్భ డేటా కేబుల్స్'పై దృష్టి సారించిందన్న వార్త ఆధునిక ప్రపంచానికి వెన్నులో వణుకు పుట్టిస్తోంది. చమురు లేకపోతే బండ్లు ఆగుతాయి, కానీ డేటా లేకపోతే దేశాలే ఆగిపోతాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఫిజికల్ వార్ నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వార్‌గా మారుతుంది. హార్మూజ్ జలసంధి కేవలం నౌకలు వెళ్లే దారి మాత్రమే కాదు, అది ప్రపంచాన్ని కలిపే డిజిటల్ హైవే కూడా. ఇరాన్ మీడియా నుంచి అందుతున్న సంకేతాల ప్రకారం.., అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను దెబ్బతీయడానికి ఇరాన్ ఇప్పుడు 'సముద్రగర్భ కేబుల్స్'ను ఆయుధంగా వాడుకోవాలని చూస్తోంది. ఇది జరిగితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఊహించని విపత్తును ఎదుర్కోవాల్సి ఉంటుంది. మనకు ఇంటర్నెట్ శాటిలైట్ల ద్వారా వస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ వాస్తవానికి 95 శాతానికి పైగా అంతర్జాతీయ డేటా ట్రాఫిక్ సముద్రం అడుగున ఉండే కేబుల్స్ ద్వారానే సాగుతుంది. గల్ఫ్ దేశాలను యూరప్, ఆసియాతో కలిపే అనేక ప్రధాన కేబుల్ వ్యవస్థలు హార్మూజ్ జలసంధి గుండా వెళ్తాయి. అంతర్జాతీయ బ్యాంకింగ్ లావాదేవీలు, క్లౌడ్ డేటా స్టోరేజ్, గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, ప్రభుత్వాల మధ్య కమ్యూనికేషన్ అంతా ఈ కేబుల్స్ పైనే ఆధారపడి ఉంటుంది.

**అసలు వ్యూహం ఇదేనా?**

చమురు ట్యాంకర్లను అడ్డుకోవడం వల్ల ఇరాన్ ఇప్పటికే ప్రపంచ దేశాల ఆగ్రహానికి గురైంది. ఇప్పుడు డేటా కేబుల్స్ ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా మరింత ఒత్తిడి తీసుకురావాలని చూస్తోంది. ఈ కేబుల్స్ సముద్రం అడుగున కొన్ని అడుగుల లోతులో ఉంటాయి. ఒక చిన్న లంగరు ద్వారా లేదా ఉద్దేశపూర్వకంగా సబ్‌మెరైన్లతో వీటిని కట్ చేయడం చాలా సులభం. ప్రధాన కేబుల్స్ దెబ్బతింటే, పెర్షియన్ గల్ఫ్ దేశాల్లో ఇంటర్నెట్ పూర్తిగా స్తంభించిపోతుంది. బ్యాంకింగ్ సర్వీసులు ఆగిపోయి, ప్రజలు నగదు విత్‌డ్రా చేసుకోలేక, ఆన్‌లైన్ పేమెంట్స్ చేయలేక గందరగోళం నెలకొంటుంది. ఇరాన్ గనుక ఈ డేటా యుద్ధానికి దిగితే, అది కేవలం అమెరికా-ఇజ్రాయెల్ దేశాలనే కాదు, మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది. ఆధునిక ప్రపంచం ఎంతగా టెక్నాలజీపై ఆధారపడి ఉందో, ఆ టెక్నాలజీ ఎంత సులభంగా దెబ్బతినవచ్చో ఈ పరిణామం హెచ్చరిస్తోంది. చమురు సరఫరాను పునరుద్ధరించడానికి ఆరు నెలలు పడుతుందని పెంటగాన్ చెబుతున్న తరుణంలో.. డేటా కేబుల్స్ కు నష్టం జరిగితే పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం.

# అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతాం

భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఈ జిల్లా పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే అగ్రస్థానానికి చేరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గతంలో వెనుకబడిన రంగారెడ్డి జిల్లా ఎలాగైతే సంపన్న ప్రాంతంగా మారిందో, విశాఖకు సమీపంలో ఉన్న అనకాపల్లిని కూడా మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ సోలార్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 6.5 గిగావాట్ల ఇన్‌గాట్-వేఫర్ తయారీ ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధిపై తన ప్రభుత్వ దార్శనికతను ఆవిష్కరించారు.

**పెట్టుబడులతో పునర్నిర్మాణం**

గత ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించాలన్న ఏకైక లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేస్తూ, ఇప్పుడు రెన్యూ ఎనర్జీ సంస్థ భారీ పెట్టుబడితో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం రాష్ట్రంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, రాంబిల్లిలో సోలార్ ఫలకాల తయారీ పరిశ్రమ రావడం ద్వారా రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.

**గ్రీన్ ఎనర్జీయే లక్ష్యం**

రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ రంగంలో రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఒప్పందాలు (ఎంఓయూలు) సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్క ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థే రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోందన్నారు. అభివృద్ధికి విద్యుత్ వినియోగం ఒక సూచిక అని, అందుకే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వివరించారు. దీనిలో భాగంగా పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, ఆర్టీసీ కూడా 1,050 గ్రీన్ బస్సులను ప్రవేశపెడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని చంద్రబాబు ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏలు) రద్దు చేయడం, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం వంటి చర్యలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని మోపి 'ట్రూ అప్' ఛార్జీల రూపంలో వసూలు చేశారని విమర్శించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తమ ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్ సంస్కరణల ఫలాలను ప్రజలకు అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# తెలంగాణలో నేటి నుంచే వేసవి సెలవులు

విద్యార్థులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే వేసవి సెలవుల సందడి తెలంగాణలో మొదలైంది. నేటి నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లలకు వేసవి సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, నేడు (ఏప్రిల్ 23) విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలన్నీ వేసవి సెలవుల కారణంగా మూతపడనున్నాయి.

**సమ్మర్ హాలిడేస్ షెడ్యూల్:**

ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు మొత్తం 50 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు ఉండనున్నాయి.

జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి.

సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు జరిగేవి, కానీ ఈ ఏడాది ఎండలు ఇప్పటికే 40 డిగ్రీలు దాటుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ముందస్తుగానే సెలవులు ప్రకటించింది.

# జయమంగళ వెంకటరమణ రాజీనామా తిరస్కరించిన ఏపీ శాసనమండలి చైర్మన్

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సమర్పించిన రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవి యథాతథంగా కొనసాగనుంది. వివరాల్లోకి వెళితే, 2024 నవంబరులో జయమంగళ వెంకటరమణ వైసీపీకి, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, తన రాజీనామాను ఛైర్మన్ ఉద్దేశపూర్వకంగా ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన గత ఏడాది హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఇటీవల విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, జయమంగళ రాజీనామాపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది సైతం హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఛైర్మన్ మోషేన్ రాజు, జయమంగళ రాజీనామాను తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజీనామాకు జయమంగళ సమర్పించిన సమాధానం సంతృప్తికరంగా లేదనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. హైకోర్టు ఆదేశాల తర్వాత చోటుచేసుకున్న ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజీనామా తిరస్కరణకు గురవడంతో చట్టప్రకారం జయమంగళ ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు.కాగా, అప్పట్లో వైసీపీకి రాజీనామా చేసిన జయమంగళ వెంకటరమణ... పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

# తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్... రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇవాళ తమిళనాడులో మొత్తం 234 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, పశ్చిమ బెంగాల్ లో 152 స్థానాల్లో తొలి విడత పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రజలు, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీ ఉత్సాహం ప్రదర్శించారు.

ఎన్నికల సంఘం అంచనాల ప్రకారం, సాయంత్రం 5 గంటలకే పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం, తమిళనాడులో 82.24 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 82 శాతం, 74 శాతం కంటే గణనీయంగా అధికం కావడం గమనార్హం. ఎన్నికలకు ముందు తీవ్ర వివాదానికి దారితీసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డ్రైవ్ ప్రభావం ఏమాత్రం కనిపించకపోగా, పోలింగ్ శాతం ఊహించని స్థాయికి చేరడం విశేషం.తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ, నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే), తమిళగ వెట్రి కళగం (టీవీకే) మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. చెన్నైలో పోలింగ్ చివరి గంటలో, ఓటర్లు తమ హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఏఐఏడీఎంకే అభ్యర్థి డి. జయకుమార్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ వంటి ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఎన్నికల్లో కన్యాకుమారి జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తి వెల్లివిరిసింది. రోడ్డు సౌకర్యం లేని మారుమూల కొండ ప్రాంతాలకు చెందిన 'కని' గిరిజన తెగ ప్రజలు, పెచిపారై డ్యామ్‌లో పడవలపై ప్రయాణించి వచ్చి మరీ ఓటు వేశారు. డ్యామ్‌లో నీటిమట్టం ఎక్కువగా ఉండటంతో, జిల్లా యంత్రాంగం లైఫ్ జాకెట్లతో కూడిన మూడు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించింది. మరోవైపు, డీఎంకే కూటమి 200కు పైగా స్థానాల్లో గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ఎండీఎంకే నేత వైగో ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, పశ్చిమ బెంగాల్‌లో తొలి విడతలో భాగంగా 16 జిల్లాల పరిధిలోని

152 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉత్తర బెంగాల్‌లోని కూచ్ బెహార్, డార్జిలింగ్, జల్‌పాయ్‌గురి, దక్షిణ బెంగాల్‌లోని ముర్షిదాబాద్, పురులియా, బంకురా వంటి జిల్లాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. మిగిలిన 142 నియోజకవర్గాలకు రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఫలితాలు రెండు రాష్ట్రాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం

సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని, 'జీరో మ్యూల్ అకౌంట్లు' లక్ష్యంగా పనిచేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 45 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన 75 మంది సీనియర్ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నుంచి దోచుకున్న డబ్బును మళ్లించేందుకు వాడే 'మ్యూల్ అకౌంట్ల'ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.

ఇటీవల హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ఆక్టోపస్'లో భాగంగా మ్యూల్ అకౌంట్లు తెరిచేందుకు కొందరు బ్యాంకు అధికారులు సైబర్ నేరగాళ్లకు సహకరించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ బ్యాంకు అధికారులతో నేరుగా మాట్లాడారు. అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఐ సిట్) ఎం. శ్రీనివాసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... "బ్యాంకు బ్రాంచ్‌లు కొత్త ఖాతాలు తెరిచే టార్గెట్లపై కాకుండా, పౌరుల భద్రత, సంస్థాగత సమగ్రతపై దృష్టి పెట్టాలి. దీనికోసం 'ట్విన్-ఛాలెంజ్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. 'జీరో సైబర్ క్రైమ్ బాధితులు', 'జీరో మ్యూల్ అకౌంట్లు' అనే అంశాలను బ్రాంచ్‌ల పనితీరుకు కొలమానంగా తీసుకోవాలి. ఖాతాల సంఖ్యను పనితీరుకు ప్రామాణికంగా చూడొద్దు" అని సూచించారు. సైబర్ మోసాలకు సంబంధించి తమ సంస్థలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటించాలని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి జాతీయ హెల్ప్‌లైన్ (1930), సైబర్‌క్రైమ్ పోర్టల్ గురించి తెలియజేయాలని ఆదేశించారు. మోసపూరిత ఖాతాలు తెరవడంలో పాలుపంచుకున్న కేవైసీ వెరిఫైయర్లపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అలాంటి ఉద్యోగులను బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచే బ్లాక్‌లిస్ట్ చేయాలని అన్నారు. 'మ్యూల్ హంటర్' వంటి అధునాతన టెక్నాలజీని ఉపయోగించి మోసాలను గుర్తించాలని సూచించారు.కంబోడియా, వియత్నాం, యూఏఈ వంటి దేశాల నుంచి సైబర్ ముఠాలు పనిచేస్తున్నాయని, అవి భారతీయ మధ్యవర్తుల ద్వారా బ్యాంకు అధికారులతో కుమ్మక్కై మ్యూల్ అకౌంట్లను తెరిచి, నిధులను తరలిస్తున్నాయని సజ్జనార్ వివరించారు. ఈ నెట్‌వర్క్‌లను ఛేదించడంలో బ్యాంకుల సహకారం అత్యంత కీలకమని ఆయన తెలిపారు.

## అనంతబాబుకు సమాచారం అందించినట్టు ఆరోపణలు.. సీఐపై వేటు

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు పోలీసుల అంతర్గత సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో సర్పవరం సీఐ రవికుమార్‌పై వేటు పడింది. కేసు దర్యాప్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన రహస్య సమాచారాన్ని, పోలీసుల కదలికలను సీఐ రవికుమార్ ఎప్పటికప్పుడు అనంతబాబుకు చేరవేస్తున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దర్యాప్తు పారదర్శకతను దెబ్బతీస్తూ నిందితుడికి సహకరించినందుకు గాను, ఏలూరు రేంజ్ ఐజీ ఆయనను తక్షణమే విధుల్లో నుంచి తప్పించి, వీఆర్ కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశాలు జారీ చేశారు.

## అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం.. బెంగాల్‌ను విముక్తం చేయండి

- మొదటి పేజి తరువాయి

అక్రమంగా సరిహద్దు దాటి రానివ్వబోమని, ఇప్పటికే ఉన్న వారిని గుర్తించి పంపించివేస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువతకు దక్కాల్సిన రేషన్, ఉద్యోగాలను ఈ అక్రమ వలసదారులు లాగేసుకుంటున్నారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఆరోపించారు.మీరు వేసే ఓటు కేవలం ఒక ఎమ్మెల్యే కోసమే కాదని, అక్రమ చొరబాటుదారుల నుంచి బెంగాల్ విముక్తి కోసం కూడా అని పేర్కొన్నారు. మే 5వ తేదీతో 'దీదీ' పాలన ముగుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి తొలి దశ (152 స్థానాలు) పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికే దాదాపు 89 శాతానికి పైగా భారీ ఓటింగ్ నమోదైంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.

## జగన్ నివాసానికి వెళ్లి ఆశీస్సులు అందించిన ఒంటిమిట్ట అర్చకులు... టీటీడీ ఫైర్

- మొదటి పేజి తరువాయి

ఈ ఆలయంలో పనిచేసే అర్చకులు ప్రొటోకాల్‌ను అతిక్రమించడంపై యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. వ్యక్తిగత హోదాలో రాజకీయ నాయకుల ఇళ్లకు వెళ్లి ఆలయ మర్యాదలను పాటించకపోవడం సరికాదని భావించింది. ఈ నేపథ్యంలోనే సదరు అర్చకులపై చర్యలకు ఉపక్రమించింది. అర్చకులకు జారీ చేసిన షోకాజ్ నోటీసుల్లో రెండు రోజుల్లోగా తమ వివరణ సమర్పించాలని టీటీడీ స్పష్టం చేసింది. వారు ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కఠినమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఆలయ పవిత్రత, నియమ నిబంధనల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని టీటీడీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ నోటీసులపై అర్చకుల నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు. వారి వివరణ అందిన తర్వాత టీటీడీ తదుపరి చర్యలు తీసుకోనుంది.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వుండదు.. కేంద్రం కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

ధరల పెంపునకు సంబంధించి ప్రభుత్వ పరిశీలనలో ఎలాంటి ప్రతిపాదన లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టం చేసింది.ప్రజలలో అనవసర భయాందోళనలు సృష్టించేందుకే ఇలాంటి వార్తలను ప్రచారం చేస్తున్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. "గత నాలుగేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగని ఏకైక దేశం భారత్. అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగినప్పటికీ, ఆ ప్రభావం ప్రజలపై పడకుండా ప్రభుత్వం, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు నిరంతరం చర్యలు తీసుకున్నాయి" అని వివరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగి, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ భారత్‌లో ధరలు స్థిరంగానే ఉన్నాయని గుర్తుచేసింది.

**దేశంలో సాధారణంగానే ఎల్పీజీ సిలిండర్ల సరఫరా**

ఇదే సమయంలో దేశంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా సాధారణంగా ఉందని, ఎక్కడా కొరత లేదని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. మరోవైపు అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు నిలిచిపోవడంతో హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 103 డాలర్లు దాటగా, డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ ధర 94 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతోంది.

## జలధర-జల హారతి' 100 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి: కలెక్టర్ నిషాంతి



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 23:**జిల్లాలో భూగర్భ జల మట్టాలను పెంచడమే ధ్యేయంగా చేపట్టిన 'జలధర-జల హారతి' 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో నీటి నిల్వ కట్టడాల నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

జిల్లాలోని 11 మండలాల్లో ఇప్పటివరకు 326 గ్రామాల్లో భూగర్భ జలాల సంరక్షణ కట్టడాల కోసం స్థలాలను గుర్తించారని తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు గ్రౌండ్ వాటర్ డీడీ, డ్వామా పీడీ, ఎస్.ఎం.ఐ ఈఈ, ఫారెస్ట్ డీఎఫ్ఓ, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్ఈలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

గుర్తించిన గ్రామాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, ఇతర నీటి సంరక్షణ కట్టడాల డిజైన్లను త్వరితగతిన రూపొందించాలని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి ఎద్దడి రాకుండా ఉండాలంటే ఈ వంద రోజుల ప్రణాళికలో నిర్దేశించుకున్న లక్ష్యాలను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తయారు చేసిన ప్రణాళికలను శాఖల వారీగా నివేదికల రూపంలో అందించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పాడేరు సబ్ కలెక్టర్ ఎఫ్ఏసి, డ్వామా పీడీ కె. విద్యాసాగర్, భూగర్భ జల వనరుల శాఖ డీడీ శ్రీనివాసరావు, అటవీ శాఖ డీఎఫ్ఓ, వ్యవసాయ శాఖ ఏడీ ఎస్.బి.ఎస్ నందు, విద్యుత్ శాఖ ఎస్ఈ, ఉద్యానవన శాఖ అధికారి కె. బాలకృష్ణ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్.వి రామారావు, సమంత సాకలి తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఎమ్మార్వో ఆదేశాలైనా అమలు కాని అక్రమ నిర్మాణం

## హుకుంపేట రాళ్లగడ్డ సమీపంలో సిమెంట్ షాపుపై వివాదం




**పాడేరు , పెన్ పవర్ ఏప్రిల్ 22 :**మండల మెజిస్ట్రేట్ కూల్చివేయాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అమలు కాకుండా, అక్రమ నిర్మాణంలో సిమెంట్ వ్యాపారం కొనసాగుతున్న ఘటన హుకుంపేట రాళ్లగడ్డ సమీపంలో వివాదాస్పదంగా మారింది.

అధికారుల సమాచారం ప్రకారం, సుకురు పంచాయతీ దాల్లాయిపుట్టు గ్రామం సర్వే నెం. 2/5లోని సుమారు 0.02 సెంట్ల ప్రభుత్వ భూమిలో గెమంగి రాజు అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినట్లు 13-11-2023న గుర్తించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేయగా, 14-11-2023న మండల మెజిస్ట్రేట్ స్వయంగా స్థలాన్ని పరిశీలించి పనులు నిలిపివేయాలని ఆదేశించారు. 15-11-2023న తహసీల్దార్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ కాగా, ఆదేశాలను పాటించకపోవడంతో 16-11-2023న తహసీల్దార్ వి. రాజ్యలక్ష్మి పోలీసు శాఖ సహకారంతో కట్టడాన్ని కూల్చివేయాలని అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

అయితే ఈ ఉత్తర్వులు అమలుకాకపోవడంతో, ప్రస్తుతం అదే స్థలంలో 'శ్రీ మోదమాంబ ఏజెన్సీస్' పేరుతో సిమెంట్, ఐరన్ షాపు నడుస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇక షాపులో నాణ్యతలేని సిమెంట్, ఐరన్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, జీఎస్టీ నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాసిరకం సిమెంట్ కారణంగా ఇళ్లకు నష్టం జరుగుతోందని బాధితులు చెబుతున్నారు.

మండల మెజిస్ట్రేట్ ఉత్తర్వులు అమలు కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజనులు, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, కూల్చివేత ఉత్తర్వులను అమలు చేయాలని, సంబంధిత అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు


పెన్ పవర్ 24 NEWS

రింతాడ వై జంక్షన్ కుదింపు.. ప్రమాదాలకు ఆహ్వానం

ఎన్‌హెచ్-516 నిర్మాణంపై ప్రయాణికుల ఆందోళన

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 10:అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిర్మిస్తున్న ఎన్‌హెచ్-516 జాతీయ రహదారి పనుల్లో అధికారులు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జంక్షన్ల వద్ద వై-జంక్షన్లు ఏర్పాటు చేస్తూ రహదారి వెడల్పును తగ్గించడంతో ప్రమాదాలకు ఆస్కారం పెరుగుతోందని చెబుతున్నారు. జీకే వీధి మండలం రింతాడ గ్రామం మీదుగా హైవే నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రింతాడ జంక్షన్ వద్ద జీకే వీధి వైపు వెళ్లే మార్గానికి వై-జంక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత మధ్యలో గోతులు తవ్వి జంక్షన్ ఏర్పాటు చేయడంతో, అప్పటికే ఉన్న రహదారి వెడల్పు తగ్గిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి కావడంతో వేగంగా వచ్చే వాహనాలు ఈ వై-జంక్షన్ వద్ద మలుపు తిరిగే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ రోడ్లు కూడా సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం సమస్యను మరింత పెంచుతోందని పేర్కొంటున్నారు. రహదారి వెడల్పు తగ్గించకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో జంక్షన్ నిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

epaper.penpower.in | 2026-04-11 | Page: 7
For more details, visit epaper.penpower.in



పెన్ పవర్ వార్తకు ఎన్‌హెచ్ అధికారుల స్పందన

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 23:**అల్లూరి జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు నిర్మాణ లోపాలు, అతివేగం, అలాగే రహదారి నియమాలపై అవగాహన లోపం ప్రధాన కారణాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీకే వీధి మండలంలోని రింతాడ కూడలి వద్ద నిర్మిస్తున్న వై-జంక్షన్ కారణంగా రహదారి వెడల్పు తగ్గి ప్రమాదాలకు ఆస్కారం ఉందని ఈ నెల 11న "రింతాడ వై జంక్షన్ కుదింపుతో ప్రమాదాలకు ఆస్కారం" అనే శీర్షికతో పెన్ పవర్ పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన జాతీయ రహదారి అధికారులు, ఆ నిర్మాణ డిజైన్‌లో మార్పులు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే నిర్మించిన వై-జంక్షన్ భాగాలను తొలగించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా కొత్తగా నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉందని ముందుగానే గుర్తించి అధికారులను అప్రమత్తం చేసిన పెన్ పవర్ పత్రికను పలువురు అభినందిస్తున్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు డాక్టర్ వంపూరు గంగులయ్య శ్రద్ధాంజలి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 23**: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ జానపద కళలు & సృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ మరియు పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఘన నివాళులు అర్పించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న భాస్కరరావు బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఈ వార్త తెలిసిన వెంటనే గంగులయ్య హైదరాబాద్‌కు చేరుకుని భాస్కరరావు పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను కలుసుకుని ఓదార్పు పలికారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ, "ప్రజాహితాన్ని ముందుంచే అనుభవజ్ఞుడైన నాయకుడిని కోల్పోవడం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన చూపించిన మార్గం, విలువలు కొత్త తరం నాయకులకు ఆదర్శం. ప్రజల కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని అన్నారు. భాస్కరరావు రాజకీయ ప్రస్థానం ప్రజాసేవకు మార్గదర్శకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని గంగులయ్య పేర్కొన్నారు. భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ప్రార్థిస్తూ గంగులయ్య ఘనంగా నివాళులు అర్పించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భగీరథ మహర్షి ఆశయాలు స్ఫూర్తిదాయకం



జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్

**విజయనగరం టౌన్, పెన్ పవర్, ఏప్రిల్ 23:** లోక కల్యాణం కోసం, ప్రజల సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతో గంగానదిని భువికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి పట్టుదల మనందరికీ ఆదర్శమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసాధారణమైన పట్టుదలతో ఆకాశ గంగను భూమికి రప్పించిన భగీరథుని కృషి నిస్వార్థ సేవకు నిలువుటద్దమని కొనియాడారు. నేటి ఆధునిక కాలంలో కూడా నీటి వనరుల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జలధార - జల హారతి' వంటి కార్యక్రమాలు భగీరథుని ఆశయాలకు అనుగుణంగానే సాగుతున్నాయని, వీటి ద్వారా చెరువులు, కాలువలను పునరుద్ధరించి వ్యవసాయ రంగానికి, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని వివరించారు. ?ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భగీరథ మహర్షి చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ప్రయోజనకరమైన సేవలు అందించడమే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో సిహెచ్ సత్తిబాబు, జిల్లా బీసీ సంక్షేమ సాధికారత శాఖ అధికారిణి జ్యోతిశ్రీ, పలువురు అధికారులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఏయూ ఫీల్డ్ ట్రిప్






**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 23:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు దీ.నా.షె. బోటనీ, కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్, దీ.నా మరియు దీ.జశీఎ విద్యార్థులు తమ పాఠ్య ప్రణాళికలో భాగంగా విద్యా ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొన్నారు.
ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు ఆంధ్రా యూనివర్సిటీలోని వివిధ విభాగాలను సందర్శించారు. దీ.నా.షె. విద్యార్థులు ఆధునిక ప్రయోగశాలలు, పరిశోధనా సదుపాయాలు, విద్యా వాతావరణంపై అవగాహన పొందారు. అధ్యాపకులతో పరస్పర చర్చలు, ప్రదర్శనలు వారికి ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలపై విలువైన అవగాహనను అందించాయి.
దీ.నా మరియు దీ.జశీఎ విద్యార్థులు ప్రత్యేకంగా ఆంధ్రా యూనివర్సిటీలోని ముఖ్యమైన విద్యా, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించారు. అందులో సెంట్రల్ లైబ్రరీ, కన్వొకేషన్ థియేటర్, ఆర్ట్స్ కాలేజీ ఉన్నాయి. అదనంగా వారు ఫిషింగ్ హార్బర్‌ను సందర్శించి, సముద్ర సంబంధిత కార్యకలాపాలు, మత్స్య పరిశ్రమ, తీర ప్రాంత ఆర్థిక వ్యవస్థపై ప్రాయోగిక అవగాహన పొందారు.
విద్యార్థులు ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌ను కూడా సందర్శించారు. అక్కడ వారు వివిధ జంతుజాలాన్ని పరిశీలించి వన్యప్రాణి సంరక్షణ, జంతువుల ప్రవర్తన, జీవ వైవిధ్యంపై అవగాహన పొందారు. అలాగే బయోడైవర్సిటీ పార్క్ సందర్శన ద్వారా పర్యావరణ సమతుల్యత, వృక్ష వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ పద్ధతులపై విద్యార్థులు తెలుసుకున్నారు.
ఈ ఫీల్డ్ ట్రిప్ విద్యార్థులకు తరగతి గది బోధనకు మించి ప్రాయోగిక అనుభవాన్ని అందించి, వారి పాఠ్య లక్ష్యాలకు అనుగుణంగా జ్ఞానాన్ని పెంపొందించింది. అలాగే శాస్త్రీయ ఆలోచన, పర్యావరణ అవగాహన, భవిష్యత్ వృత్తి అవకాశాలపై వారికి ప్రేరణనిచ్చింది.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన.

✷ జిల్లా కలెక్టర్ నిషాంతి. టి



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 23:**ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు,అయన పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి
కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కార్యాలయంలో జిల్లా బి సి సంక్షేమ శాఖ నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిషాంతి. టి భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదలకు, క్రమశిక్షణకు భగీరథుడు నిలువుటద్దమని కొనియాడారు. అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసి, గంగను ధరణికి తెచ్చిన ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సగరుల సంక్షేమం కోసం ఆయన చేసిన తపస్సు ఆదర్శనీయమని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అందరూ అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.
?ఈ కార్యక్రమంలో జిల్లాజాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ (ఫ్ఏసి) ఆదిత్య వర్మ, డిఆర్ఓ (ఫ్ఏసి) ఏం వి ఎస్ లోకేశ్వరరావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠరావు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి మీ వి.గోపీనాథరావు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 23:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో ఇంగ్లీష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వానుము చిత్తబ్బాయి విలియం షేక్స్పియర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆంగ్ల భాష ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు అమితమైన అవకాశాలు ఉన్నాయని, కళాశాలలోని వనరులను ఉపయోగించుకుని ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.
వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చీ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులకు బహుభాషా నైపుణ్యం ఎంతో అవసరమని, ఆంగ్ల సాహిత్యాన్ని విరివిగా చదవాలని తెలిపారు. ఆంగ్ల శాఖ అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ విలియం షేక్స్పియర్ ఒక కాలానికే పరిమితమైన వ్యక్తి కాదని, అన్ని కాలాలకు చెందిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన రచనల ద్వారా సమాజంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు.
ఆంగ్ల అధ్యాపకులు జి. భాస్కరరావు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ఆంగ్ల భాష ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని తెలియజేశారు. కె. నిర్మల మాట్లాడుతూ అందరూ ఆంగ్లం నేర్చుకోవడం ద్వారా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకులు గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సంపాదించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి.

✷ ఆకాశలఖవరంలో రీ సర్వేపై రైతులు భారీ ర్యాలీ...



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఐదో విడత భూముల రీ సర్వే ను ఆకాశలఖవరం పంచాయతీ రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు పరపటి అప్పలరెడ్డి కోరారు. సంతబొమ్మాళి మండలం ఆకాశలఖవరం గ్రామంలో రీ సర్వేపై రైతులతో భారీ ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐక్యతతో ఉన్నామని ,అధికారులు రీ సర్వేకు వచ్చే సమయంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు చూపించి సర్వే చేసుకోవాలని సూచించారు. కొందరు తప్పుడు మాటలు, వదంతులును ప్రజలు నమ్మవద్దని సూచించారు. పంచాయతీలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో మూడు కోట్లతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు వివరించారు. భవిష్యత్తులో ఇంటింటి కుళాయిలు, హెచ్.ఎన్.పేట నుంచి ఆకాశలఖవరం వరకు బిటి రహదారి పనులు, వంశధార కాలువలు ఆధునికీకరణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరపటి.ఎర్రయ్య రెడ్డి, సుగ్గు రమేష్ రెడ్డి, కప్ప మాకులు, సీరపు షణ్ముఖ రెడ్డి, సింహాచలం, కామేష్ రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజా కళల పరిరక్షణకు ప్రభుత్వం ముందుకు రావాలి



**సదస్సులో గొంతెత్తిన కవులు, కళాకారులు రచయితలు ....**

**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 23:**రంగం ప్రజా సాంస్కృతిక వేదిక శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలాస పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రెండు రోజులుగా జరుగుతున్న తప్పెటగుళ్ళ శిక్షణ శిబిరంలో భాగంగా ఉత్తరాంధ్ర కళలు సాహిత్య పరిరక్షణ సదస్సుని నిర్వహించడం జరిగింది
ఈ సదస్సులో ప్రధాన వక్తులుగా పాల్గొన్న ఉత్తరాంధ్ర సాహిత్య పరిశోధకులు బద్రి కూర్మారావు మాట్లాడుతూ జానపదాలు అంతరించిపోతున్నాయని
ఆ జానపదాలను, సాహిత్యాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని, ఇప్పటికే నా వంతుగా చేసిన కృషి ఫలితంగా పిల్లలకు పాఠ్యాంశంగా ఉత్తరాంధ్ర పాటలు పరిచయమవుతున్నాయనీ
అయితే ఇది మాత్రమే సరిపోదు జానపద కళల్ని కాపాడుకోవడం ద్వారా ఇక్కడ యాసని భాషని రక్షించుకోవడానికి అందరూ నడుం కట్టాలని కోరారు.
సీనియర్ కళాకారులు కుమార్ నాయక్ మాట్లాడుతూ సినిమా వెండితెరపై ఉత్తరాంధ్ర పాటలు కళారూపాలు దర్శనమిస్తున్నాయని కేవలం వారి వ్యాపార లాభాలకు మన జానపద కళలను సాహిత్యాన్ని వినియోగిస్తున్నారని
అన్నారు. ఈ జానపద కళా సంపదని రక్షించి భావితరాలకు తెలియజేయాలని అలాంటి కృషి రంగం చేస్తుందని అభినందించారు
చరిత్ర సాంస్కృతి పరిశోధకులు ప్రజాగాయకులు గంద్రెటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఉన్న కళాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన ప్రోత్సాహకాలు అందించాలని, ఉత్తరాంధ్ర ప్రాంత కళాకారులకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు
ఈ ప్రాంతంలో ఇప్పటికే కొన్ని కళారూపాలు కనుమరుగయ్యాయని ఉన్న కొద్దిపాటి కళలను ఆ సాహిత్యాన్ని పరిరక్షించుకోవడానికి అందరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు.
జానపదాలను భావితరాలకు నేర్పించే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని
తద్వారా యువ కళాకారులకు మన కళల పట్ల అవగాహన పెరుగుతుందని
రంగం జిల్లా ఉపాధ్యక్షులు బెందాళం రాజేష్ అన్నారు.
సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక రాపాక ధనరాజు మాట్లాడుతూ తప్పెటగుళ్లు కళారూపాన్ని ప్రాచుర్యం కల్పించి,మరింతగా కళాకారులకు అవకాశాలు కల్పించాలని అందుకు
సిక్కులు జానపద సాహిత్య కళావేదిక
కృషి చేస్తుందని అన్నారు
యుటిఎఫ్ నాయకులు ఎల్ వి చలం మాట్లాడుతూ జానపద కళలు సాహిత్యము అమూల్యమైనవని
ఆ జానపద కళల ద్వారా మన మన భాష సంస్కృతి పరిరక్షణ జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు మన కళారూపాలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తద్వారా వాళ్ళు మానసిక శారీరక వికాసానికి కూడా ఉపయోగపడతాయని అన్నారు.
విద్యార్థుల కర్కులంలో తెలుగు జానపద పాటలు ఆటలు పెట్టాలని కోరారు.
సదస్సుకు అధ్యక్షత వహించిన రంగం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కొర్రయి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుబ్బారావు పాణిగ్రహి లాంటి వారు ప్రజా కళలను వెలుగులోకి తీసుకొచ్చారని ప్రజా చైతన్యానికి విప్లవ ఉద్యమాలకి ప్రజా కళలు ఎంతగానో దోహదపడ్డాయి అని అన్నారు.
మారిన కాలంలో జానపద ప్రజా కళలకు ఆదరణ తగ్గిందని ప్రభుత్వాలు తమ వంతు బాధ్యతగా ఈ ప్రాంత కళాకారులను కళలను కాపాడుకోవాలి అన్నారు.
కార్యక్రమంలో రంగం రాష్ట్ర అధ్యక్షులు అనంత కరుణాకర్ బాబు ఉపాధ్యక్షులు కౌనారి హేమ సోదన్
రాష్ట్ర కార్యదర్శి రంగం రాజేష్ లు రంగం చేస్తున్న కార్యక్రమాలు వివరించారు.
సదస్సులో తమ అభిప్రాయాలను చెప్పినటువంటి వక్తల తో మాట్లాడి వచ్చిన అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సదస్సు మూడు తీర్మానాల్ని ప్రభుత్వానికి పంపాలని భావించింది

1. మొదటి తీర్మానం

ఉత్తరాంధ్ర ప్రాంత కళలు, సాహిత్యాన్ని అధ్యయనం చేయటానికి ఒక ప్రత్యేక కమిటీని 20 మందితో ఏర్పాటు చేయాలనిలి
ఒక సంవత్సరం పాటు ఆ కమిటీ
ఈ ప్రాంతంలో కళల్ని అధ్యయనం చేసి
సాహిత్యాన్ని, పాటల్ని, బాణీల్ని సేకరించి
గ్రంథస్తం చేయడం ద్వారా భావితరాలకు అందించడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం అటువైపుగా చర్యలు తీసుకోవాలని సదస్సు తీర్మానం చేసింది

2 రెండవ తీర్మానం

తప్పెటగుళ్ళు, కోలాటం, చెక్కభజన, ఇతర కళారూపాల గురువులను గుర్తించి, భావితరాలకు నేర్పించే శిక్షణ శిబిరాల కేంద్రాలను ప్రభుత్వం నిర్వహించాలని,
ఈ ప్రాంతంలో ప్రసిద్ధ దేవాలయాల ఆదాయంలో నుంచి 10%
స్థానికంగా జరిగే పండుగలు ఉత్సవాలు ఊరేగింపులలో కళాకారులకు ప్రదర్శన అవకాశాలు కల్పించాలని, వారిని ప్రోత్సహించాలని సదస్సు అభిప్రాయ పడింది.

3. మూడవ తీర్మానం

ఉత్తరాంధ్ర ప్రాంతంలో జానపద కళల పైన సాహిత్యం పైన, కృషిచేసినా కవులను, కళాకారులను, రచయితలను,సాహిత్య వేతలను గుర్తించి, ప్రభుత్వం అందించే ఉగాది,హంస ఇతర అధికారిక పురస్కారాలకు ఈ ప్రాంత కళాకారులకు ప్రాధాన్యత నివ్వాలని సదస్సు తీర్మానించింది.
వృత్తి కళాకారులను కళనే జీవనాధారంగా బ్రతుకుతున్న కళాకారులను గుర్తించి
డప్పు కళాకారులకు 50 సంవత్సరాలకే ఇస్తున్న పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని సదస్సు అభిప్రాయపడింది.
ఈ మూడు తీర్మాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.
ఈ తీర్మానాల కాపీని ప్రభుత్వ పర్యటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారికి రంగం ప్రజా సంస్కృతి వేదిక అందిస్తుందని రాష్ట్ర కార్యదర్శి కళ రత్న రంగం రాజేష్ అన్నారు.
సదస్సు అనంతరం తప్పిట గుళ్ళు కళారూపం గురువులకు సదస్సులో పాల్గొన్న ముఖ్య వక్తలకు రంగం శ్రీకాకుళం జిల్లా కమిటీ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది.
కళాభివందనాలతో
కోర్రాయి శ్రీకాంత్
రంగం - శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు

## పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో (డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ) రవిబాబు గౌరవ శాసన సభ్యులు గౌతు శిరీష మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది...



**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 23:**ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవుల్లోనూ విద్యార్థులకు పోషకాహారం -- ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
వేసవి సెలవుల సమయంలో కూడా పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 16,000 పాఠశాలల్లో పోషకాహార కార్యక్రమం కొనసాగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
ఈ కార్యక్రమం ద్వారా సుమారు 15 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విద్యార్థులకు గుడ్లు, పాలు, రాగి జావ, పోషకాహార పదార్థాలు అందజేసి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.
అదేవిధంగా, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రత, తాగునీటి సదుపాయాలపై కూడా దృష్టి సారించాలని, విద్యార్థుల హాజరు, ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించి
వేసవి కాలంలో విద్యార్థులు పోషకాహారం లోపంతో ఇబ్బంది పడకుండా ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి పథకాలను మరింత విస్తరించనున్నట్లు వెల్లడిస్తూ,
రానున్న విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం పాఠశాలలో మరింత విద్యార్థులు హాజరు పెరిగేలా సహకరించమని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు....

## చిరునవ్వులతో ముగిసిన శ్రీ గౌతమి స్కూల్ సెకండ్ క్లాస్ విద్యా సంవత్సరం



**పాడేరు, పెన్ పవర్, ఏప్రిల్ 23:**శ్రీ గౌతమి హైస్కూల్‌లో సెకండ్ క్లాస్ విద్యార్థులు తమ విద్యా సంవత్సరం చివరి రోజును ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. తరగతి ఉపాధ్యాయులు మాధవి మేడం, వైజయంతి మేడం విద్యార్థులతో కలిసి తరగతి గదిలో మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.
ఏడాది పొడవునా నేర్చుకున్న పాఠాలు, ఆటపాటలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వేసవి సెలవుల్లో చేయాల్సిన సృజనాత్మక పనులను సూచించి, ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగి జ్ఞాపకాన్ని పదిలం చేసుకున్నారు.
విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో తరగతి గది ఆత్మీయతతో నిండిపోయింది.

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం ఆంగ్ల దినోత్సవం ఘనంగా జరిపారు. ప్రముఖ ఆంగ్ల కవి విలియమ్ షేక్స్పియర్ జన్మ దినం, మరణ దినం అయిన ఏప్రిల్ 23 న ఆంగ్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పి.షణ్ముఖ మాస్టర్ గ్రామీణ ప్రాంతమైన ఆ ఊరిలో ఆంగ్లం పై భయం పోగొట్టడానికి రకరకాల కళా రూపాలతో, కృత్యాలతో భాషను సమ్మిళితం చేసి పిల్లలకు ఆంగ్లం పై పట్టు సాధించడానికి తనదైన శైలిలో తన వంతు కృషి చేస్తున్నారు. 50 రకాల ఆంగ్ల కవుల చిత్రపటాలు గురించి విద్యార్థులకు వివరించారు. “మిస్ బీమ్ స్కూల్” నాటికను, ఆంగ్ల భాష ఆవిర్భావం ను హరికథ రూపం లో ఆంగ్ల భాషలో హారిక చెప్పే కథ ఆకట్టుకుంది. గ్రామర్ ఫ్యామిలీ, డోంట్ బి ల్యాజీ స్కిట్స్, ఆంగ్ల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అలాగే పదవ తరగతిలో ప్రవేశించే విద్యార్థులకు బహుమతులుగా స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఆంగ్ల భాష ను ఇలా కసితో బోధించే ఉపాధ్యాయులు ఉండటం మా పాఠశాల అదృష్టమని ఈ సందర్భంగా హెచ్ఎం శాంతకుమారి కొనియాడారు. అనంతరం షణ్ముఖ మాస్టర్, వెంకటేశ్వరరావు లను ఉపాధ్యాయులు సత్కరించారు.

# సంతబొమ్మాళి గ్రామ పంచాయతీని పరిశీలించిన కేరళ అధికారులు

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** సంతబొమ్మాళి మండలం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీని కేరళ స్థానిక పరిపాలన సంస్థ అధికారులు గురువారం సందర్శించారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో కార్యాలయం పనితీరు ప్రజలకు అందించే సేవలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్యం , తాగునీరు సరఫరా, వీధిలైట్లు నిర్వహణ సమర్థవంతంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్వహిస్తున్నట్లు ధ్రువీకరించారు.

శ్రీకాకుళం జిల్లాలో అత్యుత్తమ గ్రీనరీ మరియు ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న గ్రామ పంచాయతీగా గుర్తించి

ఐ ఎస్ ఓ -9001-2015 ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చారు. కేరళ రాష్ట్రానికి చెందిన స్థానిక పరిపాలన వ్యవహారాల సంస్థ డైరెక్టర్ వి.పి సుకుమార్ , రాష్ట్ర పంచాయితీరాజ్ కార్యాలయం అధికారి ఇమాముద్దిన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాస రావు కి ఐ ఎస్ ఓ -9001-2015 ధ్రువీకరణ పత్రము అందజేశారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి అలివేలు మంగమ్మ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయంత్ ప్రసాద్ , మండల తహసిల్దార్ గారు బి. హేమసుందర్ , మండల స్వర్ణ గ్రామం అధికారి సిహెచ్ లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాస్ , పంచాయతీ అభివృద్ధి అధికారి గేదెల విజయ్ కుమార్ వర్మ , విలేజ్ రెవెన్యూ అధికారి జె.భాస్కర్ , పిఏసిఎస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, మాజీ సర్పంచులు కళింగపట్నం లక్ష్మి, శ్ మెండ అప్పారావు, స్వర్ణ గ్రామ సిబ్బంది,పంచాయతీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తాం

* పాఠశాల వార్షికోత్సవంలో గ్రామ పెద్దల హామీ



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** సంతబొమ్మాళి మండలం యామల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీసాల శ్రీనివాసరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన యామల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు కంప్యూటర్ కోసం ఆర్థిక సహాయం అందించిన ముదిలి జగన్నాధ రావు కి గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సంజీవరావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ముదిలి జగన్నాధ రావు, క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ ,స్కూల్ కమిటీ చైర్మన్ గోవిందరావు , స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ నేలవేణి యువ నాయకుడు గెద్దయి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు శుభవార్త

* విశాఖలో మెగా జాబ్ మేళా రేపే



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో రేపు ఏప్రిల్ 24, శుక్రవారం భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. గోపాలపట్నంలోని ఎస్వీఎల్ఎన్ జెడ్పి హైస్కూల్ వేదికగా ఉదయం 9 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ జాబ్ మేళా ఏర్పాట్లను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే గణబాబు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ మేళాలో అపోలో, హెటెరో, కియా, టాటా, ఐసిఐసిఐ బ్యాంక్ వంటి 60కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://ఞుఱజూబఅఞుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా ముందస్తుగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే, ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని కోరారు.

అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు గణబాబు ఆదేశించారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా వందలాది మంది యువతకు ఉపాధి లభించే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చదవడం ద్వారా ఉన్నతస్థితికి చేరుకోగలమని తద్వారా మన జీవితాలను వృద్ధి చేసుకోగల అవకాశం కలుగుతుందని అలాగే ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను వదిలి డబ్బులు పెట్టి బయటకు వెళ్లాలనుకునే తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకసారి ఆలోచించండి లేనిపోని గొప్పలకు పోయి తిప్పలు పడొద్దు అంటూ వినూత్నంగా.



**వజ్రపు కొత్తూరు మండలం. పెన్ పవర్ : ఏప్రిల్ 23:** వజ్రపుకొత్తూరు మండలం లోని, నగరంపల్లి - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కొత్త అడ్మిషన్లు కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, ఊరు బడిని కాపాడుకుందాం అంటూ.. లక్ష్మి దేవి పేట (నువ్వలరేవు ), రాజి పేట, కాశీనగర్ గ్రామాలలో ప్లకార్డులుతో ర్యాలీగా వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. హేమారావు, విద్యాకమిటీ చైర్మన్ బి. లక్ష్మిపతి, ఉపాధ్యాయ సిబ్బంది టి. యరన్న, పి. సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, ఎల్. శ్రీదేవి, ఎన్. మంగరాజు, పి. గజేంద్ర, జె. నారాయణ, ఎమ్. అప్పలరామయ్య, జి. విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖలు శతశాతం లక్ష్యాలను సాధించాలి

* జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

**విజయనగరం టౌన్, పెన్ పవర్, ఏప్రెల్ 23 :** ప్రభుత్వ ప్రాధాన్యత సూచికల (కీ ఫెర్‌ఫార్మెన్స్ ఇండికేటర్స్) అమలులో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ శాఖల పనితీరును సమీక్షించిన కలెక్టర్, నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా జిల్లాలోని అన్ని శాఖలు తప్పనిసరిగా 'ఏం' గ్రేడ్ సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ కావడంలో కెపిఐ కీలకమని, ఆయా సూచీల్లో వెనుకబడిన శాఖలు తక్షణమే పురోగతి సాధించాలని సూచించారు. అంతకుముందు ప్రణాళికాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పియూష్ కుమార్ మాట్లాడుతూ, 2026-27 సంవత్సరానికి సంబంధించి 396 ఇండికేటర్స్‌లో అత్యుత్తమ గ్రేడ్‌లను సాధించేదుకు ఆయా శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు కృషి చేయాలని కోరారు. అలాగే మండలాలకు



నిర్ధేశించిన 199 ఇండికేటర్స్‌లో మెరుగైన పనితీరును ప్రదర్శించాలన్నారు. 29వ తేదీనాటికి అన్ని నివేదికలను సమగ్రంగా అందజేయాలని చెప్పారు. జిఎస్‌డిపి లక్ష్యాలను వివరించారు. 1,2,3వ సవరించిన అంచనాలకు అనుగుణంగా మండలాల వారీగా కూడా ఎండిపిల అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ పి.బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఐ.డి. బాలచంద్రకు



**అభినందనలు తెలిపిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిభావంతుడైన అథ్లెట్ ఐ.డి. బాలచంద్ర అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. శ్రీలంక రాజధాని కొలంబోలో నిర్వహించనున్న సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ (ఎస్బికేటి) ఇంటర్నేషనల్ గేమ్స్ - 2026లో అథ్లెటిక్స్ విభాగంలో బాలచంద్ర ఎంపిక కావడంతో ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, బాలచంద్ర కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. క్రీడల్లో నిరంతర శ్రమతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మే 17 నుంచి మే 22 వరకు కొలంబోలో జరగనున్న ఈ అంతర్జాతీయ క్రీడల్లో బాలచంద్ర తన ప్రతిభను చాటుకుని ఉత్తమ ప్రదర్శన కనబరచి పతకాలు సాధించాలని గణబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మరో పదవి కట్టబెట్టి నా బాధ్యతను మరింత పెంచారు.

**పలాస.. పెన్ పవర్ :ఏప్రిల్ 23:** అదనంగా మరో పదవిని నాకు నా బాధ్యతను మరింత పెంచారని పలాస నియోజకవర్గం శాసనసభ్యులు గౌతు శిరీష అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఐ.టి మంత్రి నారా లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో వారి నమ్మకాన్ని ఉమ్ చేయను అని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోరికాన శంకర్రావు, సేసుమన మౌళి, సంతోష్ దేవుడయ్యా తో పాటు 31 మంది వార్డు మెంబర్లు ఆమెను దృశ్యాలు కప్పి సన్మానించారు.



## పోర్టు ఆర్ అండ్ ఆర్ కాలనీకి రూ.1.50 కోట్ల తో తాగునీటి సరఫరా

* టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** సంతబొమ్మాళి మండలం నౌపడ లోని మూలపేట పోర్టు ఆర్ అండ్ ఆర్ కాలనీ లో గురువారం రూ. 1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన తాగునీటి పథకాన్ని మండల టిడిపి నాయకులతో కలిసి టెక్కలి ఆర్డీవో ఎం. కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ఆర్ అండ్ ఆర్ కాలనీకి 1,50,000 లీటర్ల వంశధార నీటిని టెక్కలి నుండి సరఫరా చేస్తున్నామని అన్నారు. వేసవిలో టెక్కలి నుండి వంశధార నీరు సరఫరా చేయడానికి అవకాశం లేదన్నారు. ఇందుకోసం ఉద్దానం గ్రామీణ నీటి పథకం ద్వారా దేవునల్తాడ నుండి పైపులైను వేసి ఇక్కడి ప్రజలకు కావలసినంత నీరు సరఫరా చేయడానికి నిర్ణయించామన్నారు. పాత టెక్కలి పట్నం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నౌపడ మీదుగా సుమారు 13 కిలోమీటర్లు పైప్ లైన్ వేసి నీరు ఇక్కడికి తేవడానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు అట్టాడ రాంప్రసాద్, జీరు భీమారావు, చిదపాన ధర్మార్జునురెడ్డి, రెడ్డి అప్పన్న, పుక్కల్ల శ్రీనివాసరావు, కుచెట్టి కాంతారావు, కోట నారంనాయుడు, జీరు సుందరరావు, కర్రి విష్ణుమూర్తి, తిరుపతిరావు, డీఈఈ సుధాకర్, తహశీల్దార్ బి.హేమసుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ ఏసీపీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు



**ఎన్ఏడీ, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** విశాఖపట్నం వెస్ట్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెడాడ ప్రదీప్తిని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సభ్యులు ఆమెకు శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తమ ప్రాంతాల్లో ఉన్న వివిధ సామాజిక సమస్యలు, భద్రతకు సంబంధించిన అంశాలను ఏసీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం, చట్ట పరిరక్షణ, న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన ఏసీపీ ప్రదీప్తి, ప్రజల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తప్పక తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు న్యాయం జరిగేలా పోలీసులు కట్టుబడి పనిచేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ సభ్యులు, ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తోట సుబ్బారాయుడు, అడ్వకేట్ చెవ్వేటి జీవన్ కుమార్, బోనెల జోసెఫ్, జనార్దన్ రావు, ముద్రగడ శ్వేత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తిలో బంగారమ్మ తల్లి వార్షికోత్సవం

- మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రత్యేక పూజలు



**పెందుర్తి, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గంలోని 95వ వార్డు, గొల్లవిల్లివానిపాలెం గ్రామ ఆరాధ్య దేవత అయిన బంగారమ్మ తల్లి ఆలయంలో వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పెందుర్తి వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.

ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన ఆయన, ఈ ప్రాంత ప్రజలందరికీ బంగారమ్మ తల్లి కృప ఉండాలని ప్రార్థించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం అమ్మవారి దీవెనలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన ఏర్పాట్లపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో అందరి సహకారం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 95వ వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, 97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్, చందు యాదవ్, అనిత, పద్మ, ఆకులు వాసు, కర్రీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో 9 త్రాగునీటి పథకాలు ప్రారంభం.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23.** విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో ఏపీ ఎఫ్ ఆర్థిక సహాయంతో మండలంలోని చౌడపల్లి పంచాయతీ, అంజలి శనివారం పంచాయితీ పరిధిలోని తొమ్మిది గ్రామాల్లో గ్రావిటీ ఆధారిత త్రాగునీటి పథకాలు మరియు సంప విత్ గ్రావిటీ నీటి పథకాలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ ఇటువంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. దీంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మహిళలు మరియు పిల్లలు నీటి కోసం వెచ్చించే సమయం శ్రమ తగ్గుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా గ్రామాల పురోగతి కి ఎంతో దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఈ తరహా పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. నవనిర్మాణ సమితి ప్రాజెక్టు మేనేజర్ సన్యాసిరావు మాట్లాడుతూ నవనిర్మాణ సంస్థ నర్సీపట్నం కేంద్రంగా అల్లూరి జిల్లా 11 మండలాల్లో ఇప్పటివరకు సుమారుగా 631 గ్రామాల్లో త్రాగునీటిని అందించడం జరిగిందన్నారు. ఈ తాగునీటి పథకాలు అన్నీ కూడా గ్రామస్తుల భాగస్వామ్యంతో చేపట్టడం జరిగిందన్నారు. చౌడుపల్లి పంచాయతీలో ఐదు గ్రామాల్లో, అంజలి శనివారం పంచాయితీలో నాలుగు గ్రామాల్లో త్రాగునీటి పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నవనిర్మాణ సమితి సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు చిట్టిబాబు, రమణమ్మ, కుమారి, లింగన్న పడాల్, తాజా మాజీ సర్పంచ్ లలిత కుమారి, వెంకటయ్య, ఎస్ కృష్ణ పడాలి, మాజీ ఎంపీటీసీ వీరబాబు, జి మంగు, కరుణానిధి, వార్డు మెంబర్ సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ ఉచిత భూసార పరీక్షలురైతులకు ఎంతో ఉపయోగకరం.. తెలుగుదేశం నాయకులు శనపతి సత్యన్నారాయణ.



**పెన్ పవర్ ఏప్రిల్ 23:** చీపురుపల్లి మన గ్రోమోర్ సెంటర్ వారు కోరమండల్ వారి సౌజన్యంతో చుక్కవలస గ్రామంలో నిర్వహించిన ఉచిత భూసార పరీక్షలు రైతులకు ఎంతో మేలు చేకూరుస్తాయని చుక్కవలస రైతు బిడ్డ మరియు తెలుగుదేశం సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణ అన్నారు. రైతులు తమ భూమి నుండి మట్టిని తీసుకుని వచ్చి ఈ భూ పరీక్షలు నిర్వహించుకోవడం వలన భూమిలో గల లోపాలను గుర్తించి అవసరమైన వాటి నివారణకు అవసరమైన ఎరువుల వాడుకోవడం వలన రైతు అధిక దిగుబడులు పొందేందుకు వీలుంటుందని ఆయన తెలియజేశారు. మన గ్రోమోర్ వారు అందించిన ఈ సదా అవకాశం ఎంతోమంది రైతులకు మేలు చేకూర్చిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ రీజినల్ మేనేజర్ లక్ష్మీ ప్రసన్న విజయనగరం ఏరియల్ మేనేజర్ మహేష్, సంతోష్, చీపురుపల్లి మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ ప్రసాద్ మన గ్రోమోర్ సిబ్బంది ముడిల గోవిందరావు ఇతర సిబ్బంది మరియు చుక్క వలస గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలంకారప్రాయమైన త్రాగునీటి పథకాలు.




- ట్యాంకులు ఏర్పాటు చేశారు... నీరు ఇవ్వడమే మరిచారు.
- గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవంలోనూ అదే పరిస్థితి.
- గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారుల నిర్వాకంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23.** గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చింతపల్లి గ్రామంలో త్రాగునీటి పథకాలకు గ్రహణం పట్టింది. త్రాగునీటి కల్పనకై ప్రభుత్వాల నుంచి లక్షలాది రూపాయల నిధులు విడుదల అవుతున్నప్పటికీ స్థానికంగా ఉన్న గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు త్రాగునీటి పథకాల నిర్వహణలో అలసత్వం కారణంగా ప్రజలకు త్రాగునీరు అందని పరిస్థితి నెలకొంది. మండలంలో 17 పంచాయతీలు ఉన్నప్పటికీ, ఒకప్పటి శాసనసభ నియోజక వర్గంగా, ప్రస్తుతం మండల కేంద్రంగా, మండలంలో ఏకైక మేజర్ పంచాయతీగా ఉన్న చింతపల్లిని త్రాగునీటి సమస్య పట్టిపీడిస్తుంది. చింతపల్లిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తరతరాలుగా ఉన్న పెద్ద పైపు ఊట నీరు మినహా మిగిలిన ఏ నీటి పథకాలు ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు ఇవ్వలేదని చెప్పక తప్పదు. గ్రామంలో సాయి నగర్, సాడిపేట తదితర పలు ప్రాంతాలకు జిల్లా పరిషత్ నిధుల నుంచి జడ్పిటిసి, ఎంపీపీ, స్థానిక సర్పంచ్ లు అనేక త్రాగునీటి పథకాలు తీసుకువచ్చినప్పటికీ వాటిని సద్వినియోగ పరచడంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన నేటికీ ఆ పథకాలు కార్యరూపం దాల్చని పరిస్థితి నెలకొంది. సాడీపేట వీధికి సంబంధించి స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య బోరు వేయించడమే గాక,10 లక్షల రూపాయల నిధులు వెచ్చించి ట్యాంకు ఏర్పాటుకు కృషి చేసినప్పటికీ ట్యాంక్ ఏర్పాటు చేయడంలో గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులకు నెలల సమయం పట్టింది. ఈ క్రమంలో చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం రావడంతో ఆగ మేఘాల మీద పనులు నిర్వహించి ట్యాంక్ ఏర్పాటు చేశారు గానీ, దాని ద్వారా ప్రజలకు, భక్తులకు చుక్కనీరు అందించిన పాపాన పోలేదు. కనీసం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా నీటి పథకాలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావలసిన ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే అపవాదు లేకపోలేదు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు లక్షలు వెచ్చించి నప్పటికి, వాటిని సద్వినియోగపరచడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. ఇదే క్రమంలో ప్రతి ఏటా నిర్వహించే చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ నీటిపారుదల శాఖ, అదేవిధంగా పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసే త్రాగునీటి ట్యాంకులు ఈ ఏడాది ఉత్సవంలో నీరులేని ట్యాంకులుగానే దర్శనమిచ్చాయి. ఉత్సవం నాలుగు రోజులు గ్రామంలో వేసవి తాపం ఎక్కువగా ఉన్నప్పటికీ గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రాగునీటి ట్యాంకుల కల్పనలో లోపాల కారణంగా ఉత్సవానికి తరలివచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతి ఏటా గ్రామంలో పలు వీధులలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందని తెలిసినప్పటికీ ఆ సమస్యను కనీసం తాత్కాలికంగా నైనా పరిష్కరించేందుకు గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు కృషి చేయడం లేదనే అపవాదు లేకపోలేదు. మండలంలో అనేక గ్రామాలలో వివిధ ట్రస్టులు కల్పించిన త్రాగునీటి గ్రావిటీ పథకాలు నిరంతరాయంగా నీటిని అందిస్తుంటే, ప్రభుత్వపరంగా లక్షలు వెచ్చించిన త్రాగునీటి పథకాలు మూన్నాళ్లకే మూలకు చేరుతున్నాయి. మరికొన్ని పథకాలు నెలలు గడుస్తున్నా వినియోగంలోకి తీసుకు రాకపోవడం తో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. చింతపల్లి మండల కేంద్రంలోనే గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారుల పరిస్థితి ఈ విధంగా ఉందంటే, మిగిలిన పంచాయతీలలో వారి పనితీరు ఏ విధంగా ఉంటుందో ఆ శాఖ ఉన్నతాధికారులు, పాలకులు ఆలోచించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# కరెంటు షాక్ తో తీవ్ర గాయాలు..



**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23:** చీపురుపల్లి మండలం పెదనడిపల్లి గ్రామంలో గురువారం నాడు జరిగిన విద్యుత్ ఘాతం ప్రమాదంలో గ్రామానికి చెందిన పొట్లూరు తౌడు అనే వ్యక్తి తీవ్రంగా కాళీ గాయాలు పాలయ్యాడు. పెద నడిపల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో కేంద్ర ప్రభుత్వం అమలు జరిపిన సూర్య ఘర్ విద్యుత్ పనులకు సంబంధించి విధి నిర్వహణలో ఉండగా విద్యుత్ షాక్కు సంభవించడంతో తవుడు శరీరం ఖాళీ తీవ్ర గాయాల పాలయ్యింది. స్థానికుల సహకారంతో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కొరకు విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీ వాణి



**కురుపాం,పెన్ పవర్,ఏప్రిల్ 23 :** కురుపాం నియోజకవర్గం ఎలక్ట్రానికి మీడియా జర్నలిస్ట్ గా పనిచేస్తున్న డొనక. ప్రదీప్ తల్లి ఇటీవల మరణించారానే విషయం తెలుసుకొని మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీ వాణి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు...ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. మృతికి కి గల కారణాలు కుటుంబ సభ్యులు ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆమె ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.. ఆమె వెంట మాజీ తాజా సర్పంచ్ సుజాత,నిషార్, టకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురుపాంలో దళిత నాయకుల ఆందోళన

**అనంత బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్**



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** కురుపాం గాంధీ నగర్ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద, దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబును వెంటనే అరెస్ట్ చేసి, ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని దళిత నాయకులు డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు..ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. హత్యలు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలు వైసీపీ నాయకులకు అలవాటుగా మారాయని ఆరోపించారు.సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు యాకోబు, సుందర్రావు, రామారావు, నాగేష్, రమేష్, శరత్, అనీష్, చంటి, గంగులు, సాంబమూర్తి, రాజేష్, పవన్, రాకేష్, రోహిత్, నితిన్, అనసూయ, విజయ, సుజాత, లక్ష్మి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలలో ఉన్న నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలి




మంచి ఫలితాలు సాధించాలి

**సాలూరు . పెన్ పవర్ ఏప్రిల్ 23:**పిల్లలలో నైపుణ్యాన్ని నైపుణ్యాన్ని గుర్తించే విధముగా ఉపాధ్యాయులు పనిచేసే మంచి ఫలితాలు సాధించాలని కరస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాసరావు అన్నారు. పట్టణములో వెంకట విద్యాగిరి పాఠశాల 36వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు సత్ప్రవర్తన, నైతిక విలువలు ఉండాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. పాఠశాల ఆవరణలో మంచి ఆలాదకరమైన వాతావరణంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించి మంచి విద్యను పిల్లలకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం నాటికలు నిర్వహించారు.. పాఠశాల ఆవరణ ఘనముగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పిల్లలకు కరస్పాండెంట్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయం పై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి యు. వెంకటమురళి కృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని
కోరారు. మే నెలలో కురిసిన వర్షాలకు పెసర, పిల్లి పెసర, కట్టి జనుము వంటి విత్తనాలు జల్లుకొని జూన్ నెలలో రైతులు తమ భూములను కలియ దున్నికోవాలన్నారు. వరి పంట వేయటం వల్ల మొదటి సారి వేసే రసాయన ఎరువులను వినియోగించవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. రైతులు వాడే రసాయన ఎరువుల్లో 40శాతం ఎరువులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా మొక్కకు అందించాలని ఈ విషయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని గ్రామీణ వ్యవసాయ సహాయకులను సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో టెక్కలి ఏడీఏ ఏ.జగన్మోహన్‌రావు, ఏవో ఎస్ గోవిందరావు, వీఏఏలు ఉన్నారు.

## ఘనంగా విగ్రహావిష్కరణ మహోత్సవం..




**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23 :**చీపురుపల్లి మండలంలోని మెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు
1992-93 పూర్వ విద్యార్థుల సౌజన్యంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్ ఉమా కుమారి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణ సమయంలో బాధ్యత వ్యక్తులుగా క్రమశిక్షణలో నడిపించి విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుని సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయిని ఎస్ ఉమా కుమారి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడం భాగ్యంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు స్థానిక పెద్దలు పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి పూర్వ విద్యార్థి ప్రస్తుత కర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ నారాయణరావును ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

# బెహరా హాస్పిటల్లో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

**అరుదైన కేసును సమర్థంగా నిర్వహించిన వైద్య బృందం**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** స్థానిక గోపాలపట్నం తీవ్ర ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ఓ మహిళకు స్థానిక బెహరా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడారు. గర్భసంచికి ప్రేగులు మరియు మూత్రాశయం (నీరుడు సంచి) అతుక్కుపోవడంతో బాధపడుతున్న ఈ మహిళకు సుమారు ఐదు గంటలపాటు ఆపరేషన్ చేసి చికిత్స అందించినట్లు ఆసుపత్రి గైనకాలజిస్టు డా. ప్రవీణ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే, సుజాతనగర్ ప్రాంతానికి చెందిన మహిళ పీరియడ్స్ సమయంలో తీవ్రమైన నొప్పితో ఆసుపత్రిని సంప్రదించింది. వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆమె రెండు అండాశయాల్లో సుమారు 8 సెంటీమీటర్ల పరిమాణంలో "చాక్లెట్ సిస్టులు" (రక్తం గడ్డకట్టడం వల్ల ఏర్పడే గడ్డలు) ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా గర్భసంచి కూడా దళసరిగా మారినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో గైనకాలజీ విభాగంతో పాటు జనరల్ సర్జన్, యూరాలజిస్ట్‌లతో కూడిన ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటుచేశారు. డా. ప్రవీణ్య, డా. సృజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ అనంతరం మహిళ ఆరోగ్యం స్థిరంగా ఉందని, ప్రస్తుతం కోలుకుంటోందని వైద్యులు పేర్కొన్నారు. క్లిష్టమైన పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి వర్గాలు అభినందించాయి.




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సీనియర్ జర్నలిస్ట్ మోహనరావు మృతి



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 23 :** టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం లోని కోటపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కోత మోహనరావు గురువారం మృతి చెందారు. కొద్దిరోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మోహనరావు సుదీర్ఘ కాలం ఆంధ్రప్రభ దినపత్రికలో టెక్కలి నియోజకవర్గం నుండి సేవలు అందించారు. ఆయన గత కొంతకాలంగా పాత్రికేయ వృత్తికి దూరంగా ఉన్నారు. ఆయన మృతిపై టెక్కలి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సంతాపం తెలిపారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలి

★ ఆర్ డి ఓ కార్యాలయం వద్ద ధర్నా...




**పలాస. పెన్ పవర్ :ఏప్రిల్ 23:**అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి డిమాండ్ చేశారు. పలాస ఆర్ డి ఓ కార్యాలయం వద్ద గురువారం తమ సమస్యలు పరిష్కారించాలంటూ అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయం ఎఓ ప్రకాష్ కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్స్ గా మార్చాలని, ఆయాలకు ప్రమోషన్ గైడ్ లైన్సో మార్పులు చేయాలని కోరారు. పింఛన్ తో కూడిన రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన అంగన్వాడీల మట్టిఖర్చులు అమలు సరళతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో

యూనియన్ అధ్యక్షులు బి సునీత, బి ఈశ్వరమ్మ, బి శ్రీదేవి, గీతాదేవి, పార్వతి, లక్ష్మి, కళ్యాణి, శ్రీదేవి, యాదవతి తో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 23:**ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచి, దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటే మలేరియా వ్యాధిని నివారించవచ్చని చింతపల్లి మలేరియా సబ్‌యూనిట్ అధికారి పోతురాజు తెలిపారు. ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రోషి తో కలిసి మండలంలోని నీలవరం, ఎర్రవరం గ్రామాల్లో మొదటి విడత మలేరియా నివారణ పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో, పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు పెరిగి, వాటి కాట్ల ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా వ్యాధులు పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి మలేరియా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ సూపర్వైజర్ శ్రావణి, ఎంపీహెచ్ఈఓ జాన్సన్, ఆరోగ్య సహాయకుడు సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజువాకలో భగీరథుని జయంతి అధికారిక కార్యక్రమం



**భగీరథుని కఠోర శ్రమ మరువలేనిది:ఎమ్మెల్యే పల్లా**

**గాజువాక:పెన్ పవర్ ,ఏప్రిల్ 23** భగీరథుని జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవితరాలకు ఆ స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.భగీరథ మహర్షి జయంతి సందర్భంగా గాజువాక 71 వ వార్డు దుర్గానగర్ భగీరథ పార్కులో అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే మాట్లాడుతూ పనిలో అవరోధాలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొని కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షిని ఉదాహరణగా చెబుతారని అన్నారు.గంగమ్మను భూమికి తెచ్చిన మహనీయుడు భగీరథుడని,నేటి యువత ఆయన పట్టుదలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అసాధ్యమైన పనులను భగీరథ ప్రయత్నంతో సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జ్ కర్ణం రెడ్డి నరసింహారావు గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 71 వార్డ్ కార్పొరేటర్ మాజీ రాజన్ రామారావు, సభకు ఏపీ సగర సంక్షేమ డైరెక్టర్ గుర్రం నూకరాజు అధ్యక్షత వహించారు . కార్యక్రమంలో సాగర నాయకులు గుర్రాల దేవుడు, ద్రోణాద్రి అప్పలనాయుడు, గండికోట తాతారావు ,లోవరాజు, జనసేన నాయకుడు కర్ణం కనకారావు ,శ్రీనివాసు ,బీసీ సెల్ గాజువాక నాయకుడు తమరి శివప్రసాద్, దొడ్డి సత్య రావు, వాసు. బలువు బాలు నాయుడు,71 వార్డ్ అధ్యక్షుడు నాయుడు, రొంగల్ నాయుడు, గోవిందు అధిక సంఖ్యలో కూటమి నాయకులు సగరకుల పెద్దలు పాల్గొన్నారు.

# కాఫీ కూలీలకు వారానికే వేతనాలు చెల్లించాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అమర్ డిమాండ్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 23:**ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) పరిధిలోని కాఫీ తోటల్లో పనిచేస్తున్న కూలీలకు ప్రతి వారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అమర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ఆర్వి నగర్‌లోని ఏపీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ (డీఎం) కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ, కాఫీ తోటల్లో రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులకు నెలకు ఒకసారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామన్న యాజమాన్య నిర్ణయం సరైంది కాదన్నారు. గతంలో వారానికి ఇవ్వాల్సిన వేతనాలు కూడా రెండు, మూడు వారాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు నెలకోసారి చెల్లిస్తామని చెప్పడాన్ని కార్మికులు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రెక్కాడితే గానీ డొక్కాడని కూలీల పరిస్థితిని అర్థం చేసుకుని, పాత విధానంలోనే వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో అన్ని ఎస్టేట్ల నుంచి కాఫీ కార్మికులను



ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఏపీఎఫ్‌డీసీ యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, ఉపాధ్యక్షుడు పాంగి శివకుమార్, కాఫీ యూనియన్ ఉపాధ్యక్షుడు వంతల టి.ఎస్. బాబు, బట్టి రాంబాబు, నాగరాజు, భాను, శైలజ, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు సముచిత గౌరవం

**గాజువాక:పెన్ పవర్ ,ఏప్రిల్ 23** కూటమి ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు సముచిత గౌరవం లభిస్తోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు.గాజువాక తెదేపా కార్యాలయం ఆవరణలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్షౌర దుకాణాలకు ఉచిత విద్యుత్ తో పాటు నాయీ బ్రాహ్మణులకు అనేక పదవులు కల్పించారని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు.తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయడంలో జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ లు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు.బీసీలకు సముచిత స్థానం కూటమి ప్రభుత్వంలోనే లభిస్తుందన్నారు.రెండవసారి పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును నియమించడం శుభపరిణామం అన్నారు.నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దంగా పల్లా నిలిచారని కొనియాడారు,ఈ సందర్భంగా ఛైర్మన్,డైరెక్టర్ లను సన్మానించారు.కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ కోటా నరేష్,టీడీపీ సాధికార కమిటీ జిల్లా




అధ్యక్షుడు దేవగుప్త రమేష్,గాజువాక బీసీ సెల్ అధికార ప్రతినిధి సిహెచ్ పోలారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఏవో శిరీష



**సాలూరు . పెన్ పవర్ ఏప్రిల్ 23:** సాలూరు మండలం , కూర్మరాజుపేట పంచాయతీ గిరిజన గ్రామాల్లో రైతులకు ఖరీఫ్ సీజన్ పై అవగాహన సదస్సు వ్యవసాయ శాఖ అధికారి ఏవో శిరీష గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణము వేడిగా ఉందని వర్షాలు పడిన అనంతరము మెట్టు పంటలు వేసుకున్న భూముల్లో లోతుగా దుక్కులు దున్నించాలని అన్నారు. రైతులు నిరక్షరాస్యత కారణంగా కాంప్లెక్స్ ఎరువులు యూరియా డి ఏ పి, ఫాటోస్ ఎరువులు ఎక్కువగా వినియోగించడం వలన పంట దిగుబడి తక్కువగా వస్తుందని అన్నారు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడితే దిగుబడి పెరుగుతుందని అన్నారు. పచ్చిరొట్ట ఎరువులు ఎక్కువగా వాడితే ఉపయోగకరముగా ఉంటుందని తెలిపారు. పత్తి పంట వేసిన రైతులు అంతర్ పంటగా గొట్టు ఒక లైన్లో కంది మొక్కలు వేస్తే ఉపయోగకరంగా ఉంటుందని వచ్చిన చీడపురుగులు ప్రభావం తగ్గుతుందని అన్నారు. దానివలన రైతులకు ఆధనం ఆదాయం వస్తుందని అన్నారు. పొలాలు గొట్లు పై చిక్కుడు విత్తనాలు వేసుకుంటే రైతులకు అదనముగా ఆదాయము వస్తుందని అన్నారు. విత్తనాలు కొనేముందు డీలర్ల దగ్గర రషీద్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. పురుగు మందులు వాడకం తగ్గించుకొని, సేంద్రియ వ్యవసాయం ద్వారా పంటలు పండించుకోవాలని అన్నారు.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యం..

★ చీపురుపల్లి పోలీసుల ప్రచారం..




**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23 :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత సమాజమే ప్రధాన లక్ష్యంగా కృషి జరుపుతున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని గురువారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని వంగపల్లి పేట అంబేద్కర్ కాలనీ లావే రోడ్డు ప్రాంతాలలో చీపురుపల్లి పోలీసులు ఆటోతో వినూత్న ప్రచారాన్ని నిర్వహించారు. ప్రస్తుతానికి సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల యువత మహిళలు ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు. విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో యువత పెడతావా పెట్టి గంజాయి కు బానిసలై జీవితాలు నాశనం చేసుకోకూడదని వివరించారు. గంజాయి రవాణా చేసిన నిల్వ ఉంచిన అమ్మకాలు జరిపిన తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని చట్ట పరిధిలో తీవ్రంగా శిక్షింపబడతారని హెచ్చరించారు. గంజాయి కి సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న తక్షణమే స్థానిక పోలీసులకు తెలియజేయాలని వారి సమాచారం గోప్యముగా ఉంచుతామని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ప్రత్యేకించి సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని బెట్టింగ్లకు పాల్పడకూడదని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణం జరిపేటప్పుడు తగిన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని. వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే నేరస్తుగా పరిగణింప పడతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. మహిళలను పెద్దలను గౌరవించే విధానం మహిళల పట్ల నేరానికి పాల్పడితే వాటి మీద తీసుకునే శిక్షలు గూర్చి పోలీసులు వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో చీపురుపల్లి పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్‌లో ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం వేడుకలు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పుర స్కరించుకుని శుక్రవారం జిల్లా పరిషత్ కార్యా లయంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్న ట్లు జెడ్పీ సీఈవో నారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లి పల్లి సుభద్ర, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రాధాన్యత, గ్రామీణాభివృద్ధిలో గ్రామపంచాయతీల కీలక పాత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని ఇప్పటికే అధికా రులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాల ను వేగవంతం చేయాలని, ఆత్మనిర్భర్ పంచా యతీలు, మహిళా నాయకత్వంలో అభివృద్ధి, స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, స్వీయ ఆదాయ వనరుల పెంపు వంటి అంశాలపై ప్రత్యే క దృష్టి సారించనున్నట్లు సీఈవో తెలిపారు.

కార్యక్రమాలన్నింటిని సక్రమంగా నమోదు చేసి, నివేదికలు సమర్పించాలని అధికారులకు సూ చించారు. జిల్లాలో పంచాయతీ రాజ్ దినోత్సవా న్ని అర్థవంతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం.



**అరకులోయ పెన్ పవర్ ఏప్రిల్ 23:**పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సూచనల మేరకు, 24 ఏప్రిల్ 2026 న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయబడినవి.

ఈ సందర్భంగా, ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించబడతాయి. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు విస్తృతంగా పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలపై చర్చించనున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా "ఆత్మనిర్భర్ పంచాయతీ" లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టబడతాయి. ప్రజలలో అవగాహన పెంపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

గ్రామ సభల్లో మహిళా ఆధారిత అభివృద్ధి, పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (పై ), స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (లాసడగ్స్ ), స్వంత ఆదాయ వనరుల (ఒసర్ ) పెంపు వంటి అంశాలపై చర్చలు నిర్వహించబడతాయి.

సమావేశాల షెడ్యూల్ నమోదు కోసం పంచాయతీ నిర్ణయ్ పోర్టల్, నివేదికల తయారీకి సభాసార్ యాప్ వినియోగం తప్పనిసరి చేయబడింది. కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని అధికారులకు సూచించబడింది.

గ్రామ స్థాయిలో పిడిఓ లు నోడల్ అధికారులుగా నియమించబడి, కార్యక్రమాల విజయవంత నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు.

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని

స్థానిక మండల పరిషత్ సమావేశంలో ఉదయం 10:30 కి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీసం ప్రసాద్ తెలియజేశారు.

# ఈ-కేవైసీ వేగవంతం

పాస్‌పుస్తకాల జారీకి కట్టుదిట్టమైన చర్యలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** గ్రామీణ మండలాల్లో రీసర్వే పూర్తయిన గ్రామా లలో పట్టాదార్ పాస్‌పుస్తకాల జారీ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ-కేవైసీను మరింత చురుకుగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. రాష్ట్ర సచివాల యం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన జిల్లాలోని ప్రగతి ని వివరించారు.ప్రస్తుత విధానాన్ని సమీక్షించి అవసరమైన మార్పులు చేపట్టి, లోపాలను సరి దిద్దుతూ కార్యాచరణను సమర్థవంతంగా అమ లు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ-కేవైసీ ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం ద్వారా పనులు వేగం గా పూర్తిచేస్తామని పేర్కొన్నారు.అలాగే, స్పష్ట మైన టైమ్ షెడ్యూల్‌ను అమలు చేసి పురోగ తిని నిరంతరం పర్యవేక్షిస్తామని, ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకుని లక్ష్యాలను సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపా రు.ఈ సందర్భంగా సీనియర్ ఐఏఎస్ అధికారు లు జయలక్ష్మి, సురేష్ కుమార్, ప్రశాంతి, హరి జవహర్ లాల్ రీసర్వే, పట్టాదార్ పాస్‌పుస్తకాల జారీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పా టు, జలధార వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యా ధరి, జివిఎంసీ, రెవెన్యూ, సర్వే, డ్వామా తదిత ర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి జలపాతం వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఏప్రిల్ 23**:దామనపల్లి పంచాయతీ పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో ఉన్న జలపాతం వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. స్థానిక పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆర్‌వీఎస్ లక్ష్మి, పంచాయతీ సిబ్బందితో కలిసి జలపాతం వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులు, యువకులు జలపాతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు నిర్లక్ష్యంగా జలపాతం వద్దకు చేరకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి వారిని నిలువరించాలని కోరారు. ఇటీవల చెరువులు, కాలువల్లో పడి మరణాల సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ బేరా సింహాచలం, సీఆర్‌పీ పాంగి బాలరాజు, క్లాప్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మే 5,6న విశాఖలో అసెంబ్లీ పిటిషన్ల కమిటీ పర్యటన

**విశాఖ, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ మే 5, 6 తేదీలలో విశాఖపట్నంలో పర్యటించనున్నట్లు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర వెల్లడించారు. ముందుగా ఈ పర్యటనను ఏప్రిల్ నెలలో నిర్వహించాలని నిర్ణయించినప్ప టికీ, అనివార్య కారణాల వల్ల అది రెండుసార్లు వాయిదా పడినట్లు తెలిపారు.తాజాగా పర్యట న షెడ్యూల్‌ను మే మొదటి వారానికి మార్చిన ట్లు పేర్కొంటూ, ఈ సందర్భంగా కమిటీ వివిధ ప్రజా పిటిషన్లపై సమీక్ష నిర్వహించనుందని వివరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలిస్తూ సంబంధిత అంశాలపై నిర్ణయాలు తీసుకునే దిశగా ఈ పర్యటన ఉపయోగపడ నుందని అధికారులు తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి . సి ఐ శంకర్రావు




**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23:**ఈరోజు సంకల్పం 2.0 లో భాగంగా,చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జీ. శంకర్ రావు , తన సిబ్బంది తో కలిసి, నాలుగు గంజాయి హాట్ స్పాట్ ప్రాంతాలు అయిన చీపురుపల్లి రైల్వే ట్రాక్ ప్రక్కన, చీపురుపల్లి బస్ స్టాండ్ ప్రక్కన, ఓల్డ్ హౌస్ మరియు టేకు తోట మెట్ట కాలనీ ప్రాంతాలు లో సందర్శించి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ప్రజలును అప్రమత్తం చేసి, గంజాయి మరియు డ్రగ్స్ వలన కలుగు నష్టాలు గూర్చి తెలియు జేస్తూ, ఈ ప్రాంతాలలో గంజాయి తీసుకున్న వ్యక్తుల గూర్చి, గంజాయి అమ్మిన వ్యక్తుల గూర్చి, సరఫరా చేసిన వ్యక్తుల గూర్చి గానీ సమాచారం తెలిసిన యెడల వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని, సమాచారం తెలియజేసిన వ్యక్తుల యొక్క వివరాలు గోప్యంగా ఉంచుతామని మరియు తగిన నగదు బహుమతి ఇవ్వబడునని తెలియజేయడంమైనది.

## చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం:

- జంక్ ఫుడ్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి




**పద్మనాభం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :**పద్మనాభం. మండలంలోని పక్కవాడ ప్రోగ్రాం రేవిడి సెక్టార్ లెవెల్లో చిన్నపిల్లలకు కూల్ డ్రింక్స్ ఐసు క్రీములు ఇవ్వకూడదని గురువారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం శ్రీదేవి పాల్గొని అయితిరి గర్భిణీ నుండి రెండు సంవత్సరముల పిల్లల వరకు బ్రెయిన్ డెవలప్మెంట్ 80 శాతం జరుగు తుందని అలాగే గోల్డెన్ డేస్ ప్యాకెట్లు వెయ్యి రోజులు గురించి వివరించారు. పిల్లలకు జంక్ ఫుడ్ కురుకురేలు లేస్ ప్యాకెట్లు మ్యాగీలు చిప్స్ ప్యాకెట్లు కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్ ఇవ్వకూడదని తెలియజేశారు. ఫోన్ కూడా గర్భిణీ నుండి చిన్న పిల్లల వరకు వాడకూడదని అన్నారు. హెల్దీ స్నాక్ వేరుశనగ ఉండలు నువ్వు ఉండలు కొబ్బరి ఉండలు కొమ్మ సెనగలు పెసలు రాగి పిండితో తయారు చేసినవి ఇవన్నీ పెట్టవచ్చున ని వివరించారు . పిల్లలు పెంచే విషయములో తల్లులే కాదు తండ్రులది కూడా భాగస్వామ్యం అవ్వాలని అలాగే కుటుంబ సభ్యులందరూ భాగస్వాములు కావాలని అవగాహన కల్పించా రు. బాల్యవివాహాల జరగడం వలన వచ్చే నష్టాల గురించి వివరించారు . ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్ వి పార్వతి జియో ఉన్నేసా బేగం రేవిడి పి హెచ్ సి హెచ్ వి వి రమణమ్మ అంగన్వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు,

# శిశు వైద్య సేవలకు నూతన పరికరాలు

వెంటిలేటర్, వార్మర్ ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :**విశాఖపట్నంలోని కేజీహెచ్ మరియు అనుబం ధంగా పనిచేస్తున్న పిల్లల వైద్య విభాగంలో నూ తనంగా ఏర్పాటు చేసిన వెంటిలేటర్, వార్మర్ పరికరాలను గురువారం మధ్యాహ్నం ప్రారంభిం చారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి ఈ పరికరాలను అధికారికంగా ప్రారంభిం చారు.సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఈ పరికరాలను తమ కార్పొరేట్ సామాజిక బాధ్య త కార్యక్రమం భాగంగా అందజేసింది. ఇందు లోని వెంటిలేటర్‌ను అభివృద్ధి చేయడం ప్రత్యేక తగా నిలిచింది.ఈ సందర్భంగా డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో శిశు రోగులకు తక్షణ చికిత్స అందించడంలో ఈ పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నా రు. వీటి ద్వారా సేవల నాణ్యత మరింత మెరు గుపడుతుందని ఆమె తెలిపారు.పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి మాట్లాడు తూ, దాతల సహకారం వల్ల ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని, ఇవి చిన్నారుల ప్రాణరక్షణలో ఎంతో ఉపయుక్త మవుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానం భూములు గూగుల్‌కు కేటాయింపు పై వివాదం



ప్రభుత్వం పునరాలోచించాలి కే.కే రాజు

**విశాఖ దక్షిణం పెన్ పవర్, ఏప్రిల్ 23 :**విశాఖపట్నంలోని దేవస్థానానికి చెందిన భూము లను గూగుల్ సంస్థకు లీజుకు ఇవ్వాలన్న నిర్ణ యం తీవ్ర అన్యాయమని వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీతో కలిసి మాట్లాడారు.

దేవాలయ భూములను కేవలం ధార్మిక అవస రాలకే వినియోగించాలనీ, పరిశ్రమల కోసం వినియోగించడం భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తుందని ఆయన పేర్కొన్నారు. సింహాచలం ప్రాంతంలోని సుమారు 106 ఎకరాల భూమిని గూగుల్ డేటా సెంటర్ కోసం కేటాయించాలన్న ప్రతిపాదనపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తు తం ఆ భూముల్లో పండిస్తున్న పూలు, కూరగా యలను స్వామివారికి నైవేద్యంగా ఉపయోగిస్తు న్నారని గుర్తుచేశారు.పరిశ్రమలకు తమ పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టం చేసిన కేకే రాజు, గూగు ల్ వంటి సంస్థలకు విశాఖలో ఇతర ప్రాంతాల్లో భూములు ఇవ్వవచ్చని సూచించారు. పంచా గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా భూముల కోసం పోరాటం చేస్తున్నారని, దేవస్థానం భూముల్లో నివసిస్తున్న కుటుంబాలు రెగ్యులరైజేషన్ కోరు తున్న సమయంలో ఈ నిర్ణయం అన్యాయమని అన్నారు.అలాగే సింహగిరి ప్రాంతంలో భూ ముల కేటాయింపు వల్ల పై ప్రభావం పడే ప్రమా దం ఉందని హెచ్చరించారు. ఇది నగరానికి ముఖ్యమైన తాగునీటి వనరులలో ఒకటని, పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు.గతంలో కూడా దేవస్థానం భూముల విషయంలో హామీలు నిలబెట్టుకోలేద ని ఆరోపించిన ఆయన, సింహాచలం బస్ డిపో, సెంట్రల్ జైలు కోసం తీసుకున్న భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇప్పటివరకు ఇవ్వలే దని విమర్శించారు.కూటమి ప్రభుత్వ చర్యలపై స్పందించాలని ఉప ముఖ్యమంత్రి ను ఆయన కోరారు. భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టు కుని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించా లని డిమాండ్ చేశారు.ఇదే సందర్భంగా రాంబి ల్లిలో ప్రారంభించిన రెన్యూ పవర్ ప్రాజెక్ట్‌పై కూ డా కేకే రాజు స్పందిస్తూ, ఈ ప్రాజెక్ట్‌కు 2023 లోనే అప్పటి ముఖ్యమంత్రి ప్రభుత్వం ఎంవో యూ చేసుకుందని తెలిపారు. గత ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రస్తుత ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవ దం సరికాదని, ముఖ్యమంత్రి పై విమర్శలు గుప్పించారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకులు మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బొంతువలస ఘాటీ రహదారిలో జరిగే ప్రమాదాలపై సమగ్ర సమీక్ష అవసరం

## గిరిజన జాగృతి సమన్వయ సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ విజ్ఞప్తి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 23:**అల్లూరి జిల్లాలో హైవే మార్గాల్లో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, వాటివల్ల సంభవిస్తున్న మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని గిరిజన జాగృతి సమన్వయ సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ప్రాణాలు కోల్పోవడం మరింత బాధాకరమని ఆయన అన్నారు. జీకేవీధి--కొయ్యూరు మండలాల సరిహద్దులో ఉన్న బొంతువలస ఘాటీ రహదారి నిత్యం ప్రమాదాలకు కారణమవుతుండడం ఆందోళనకరమని తెలిపారు. ఈ రహదారి నిర్మాణం సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా జరగలేదనే అభిప్రాయం స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో పర్యవేక్షణ లోపాలు, ఇంజినీరింగ్ ప్రమాణాల నిర్లక్ష్యం, కొందరు గుత్తేదారుల లాభాపేక్ష వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయా అనే అనుమానాలు ఉన్నాయని అన్నారు. పనులు మంజూరు అయిన తర్వాత తగిన సాంకేతిక పర్యవేక్షణ లేకుండానే నిర్మాణం కొనసాగుతోందని, కొన్నిచోట్ల యంత్రాల ద్వారా యథేచ్ఛగా పనులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారని వివరించారు.ఏ అభివృద్ధి పనులైనా స్థానిక ప్రజలు, నాయకులతో సమన్వయం అవసరమని, ప్రాంతీయ పరిస్థితులు, భౌగోళిక స్వభావం, ప్రమాద సూచనలపై స్థానికులకు ఉన్న అవగాహనను పరిగణనలోకి తీసుకుంటే మరింత సురక్షితమైన రహదారులు నిర్మించవచ్చని తెలిపారు.ప్రస్తుతం బొంతువలస ఘాటీ రహదారిలో పదుల సంఖ్యలో ప్రాణనష్టాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ పరిస్థితులకు బాధ్యత ఎవరిది అనే అంశంపై స్పష్టత అవసరమని అన్నారు. పాలకులు, ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులు కలిసి సమగ్ర సమీక్ష జరపాలని కోరారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న లోపాలను సరిదిద్దాలని, అవసరమైతే రహదారి నిర్మాణాన్ని పునఃసమీక్షించాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, లేకపోతే ఈ మార్గంపై ప్రయాణాలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని హెచ్చరించారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి బొంతువలస ఘాటీ రహదారిపై సమగ్ర పరిశీలన చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com